# కర్కాటకరాశిఫలితములు



**పునర్వసు: 4 పాదము**
**పుష్యమి: 1,2,3,4పా॥ ఆశ్లేష: 1,2,3,4పా**

| | | | |
|---|---|---|---|
| **ఆదాయం** | - 11 | **వ్యయం** | - 8 |
| **రాజపూజ్యం** | - 5 | **అవమానం** | - 4 |

వీరికి సెప్టెంబరు 12 వరకు గురుడు 3ట రజితమూర్తి. తదుపరి 4ట సువర్ణ మూర్తి. శని వత్సరమంతయు 6ట సువర్ణమూర్తి, ఆగష్టు 17 వరకు రాహువు 2ట, కేతువు 8ట తామ్రమూర్తులు తదుపరి రాహువు 1ట, కేతువు 7ట లోహమూర్తులు.

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి సెప్టెంబరు 12 వరకు తృతీయ స్థానముందు తదుపరి సంవత్సరాంతము వరకు అర్ధాష్టమ స్థానము నందు సంచరించును. శని వత్సరాది నుండి జూన్ 19 వరకు షష్ఠ స్థానమందు జూన్ 20 నుండి అక్టోబరు 25 వరకు వక్రముచే పంచమస్థానములోను తదుపరి అక్టోబరు 26 నుండి వత్సరాంతము వరకు షష్ఠ స్థానములోను సంచరించును. రాహువు వత్సరాది నుండి ఆగష్టు 17 వరకు ధనస్థానములోను తదుపరి వత్సరాంతము వరకు జన్మరాశిలోను సంచరించును. కేతువు వత్సరాది నుండి ఆగష్టు 17 వరకు అష్టమ స్థాన, తదుపరి వత్సరాంతము వరకు సప్తమస్థానములోను సంచరించును. గురుని తృతీయరాశి సంచారం ఆపదలను కలిగించును. తదుపరి అర్ధాష్టమ స్థాన సంచారం, వ్యయము, సౌఖ్య లోపము - మాతృవర్గ మూలక క్లేశములు. శని షష్ఠరాశి సంచారం ధనలాభము, పంచమరాశి సంచారం, పుత్రమూలక క్లేశములు, బుద్ధిమాంద్యము. రాహువు కుటుంబ రాశి సంచారము కలహమును, ధన నష్టమును, జన్మరాశి సంచారం శారీరక కష్టములను, భయమును, కేతువు అష్టమరాశి సంచారం పీడను, సప్తమరాశి సంచారం భయము, కళత్ర మూలక క్లేశములు.

ఈ రాశివారికి సంవత్సరమంతయు గురు బలము లేదు. శని బలము 3 వంతులు కలదు. రాహు బలము లేదు. కేతు బలము లేదు. పరిశీలించగా ఈ రాశి ఒక్క శని బలము యుండుటచే సామాన్య ఫలితము కలుగును. విద్యార్థులు కష్టించినను ఫలితముండదు. ఉపాధ్యాయులకు స్థానచలన సూచన. అధికారుల ఆగ్రహము, వ్యవసాయదారులకు రెండు పంటలు సామాన్యము, వ్యాపారులకు నష్ట సూచనలు, కళాకారులు, గాయకులు కష్టపడినను ఫలితముండదు. వైద్యులు, న్యాయవాదులు, ఫైనాన్స్, వడ్డీవ్యాపారులకు నామమాత్ర ఆదాయము. పౌల్ట్రీలు, జాగ్రత్తగా నిర్వహించినగాని ఫలితముండదు. అన్ని రంగాలవారికి సామాన్య ఫలితము.

ఈ రాశివారికి అదృష్ట సంఖ్య **'2'.** 4,6,8,9 తేదీలు సంఖ్యలు. ఆది, సోమ, శుక్ర, శనివారములు కలసిన మరింత యోగదాయకము. ఈ రాశివారు గురుదోష నివారణకు సంవత్సరమంతయు మాసశివరాత్రికి - శివాభిషేకములు జరుపుట, శివస్తోత్ర పారాయణలు జరుపవలెను. రాహు-కేతు దోష నివారణకు సుబ్రహ్మణ్య, దుర్గ ఆరాధనలు, దుర్గాస్తోత్ర సప్తశతీ పారాయణలు జరుపవలెను.

telugucalendar.org

Copyrights to Gollapudi, TTD Relangi Tangirala - Sri Hemalambi Nama Samvatsaram 2017-2018 Rasi Phalalu. Read Disclaimer.